Thu, 08 Feb-18; Sakshi - Hyderabad; Size : 105  sq.cm.; Circulation:-; Page : 15

# రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లాభం రెట్టింపు

**న్యూఢిల్లీ:** రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ కంపెనీ నికర లాభం ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసిక కాలంలో వంద శాతం వృద్ధి చెందింది. గత క్యూ3లో రూ.23 కోట్లుగా ఉన్న కంపెనీ నికర లాభం ఈ క్యూ3లో రూ.46 కోట్లకు పెరిగిందని రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ తెలిపింది. ఆదాయం అధికంగా రావడంతో నికర లాభం ఈ స్థాయిలో పెరిగినట్లు కంపెనీ ఈడీ, సీఈఓ రవీంద్ర సుధాల్కర్ చెప్పారు. మొత్తం ఆదాయం రూ.270 కోట్ల నుంచి 56 శాతం వృద్ధితో రూ.421 కోట్లకు చేరుకుంది. ఆర్థిక ఫలితాల నేపథ్యంలో బీఎస్ఈలో కంపెనీ షేర్ 1 శాతం లాభంతో రూ.69 వద్ద ముగిసింది.